## సైకో చేతిలో మృతి చెందిన బాలికకు పోస్టుమార్టం పూర్తి


మృతి చెందిన రియా కుమారి.

**మేడ్చల్, మార్చి23:** సైకో చేతిలో మృతిచెందిన బాలిక రియా కుమారి (6) మృతదేహానికి ఆదివారం గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తి చేసిన మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. పోచారం పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్ చెందిన హెంబ్రూమ్(30)పోచారం ఇన్ఫోసెస్ భవన నిర్మాణ పనుల కోసం ఈనెల 16న వచ్చి లేబర్ కాలనీలో ఉంటున్నాడు. ఉన్నటుండి శనివారం సైకోగా ప్రవర్తించి ఇదే ప్రాంతంలో కూలీ పనులు చేస్తున్న బీహార్‌కు చెందిన జగేశ్వర్ కూతురు రియా కుమారిని బీర్‌సీసాతో తలపై కొట్టడంతో మృతి చెందింది. పోలీసులు పాప మృతదేహన్ని గాంధీ దవాఖానకు తరలించారు. దీంతో ఆదివారం బాలిక మృతదేహనికి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన శ్రీ వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ ఉమ్మడి శామీర్‌పేట మండల కమిటీ

**శామీర్‌పేట, మార్చి 23:** బ్రాహ్మణ అభ్యుదయానికి అహర్నిశలు కృషి చేస్తానని శ్రీ వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ ఉమ్మడి శామీర్‌పేట మండల అధ్యక్షుడు నందగిరి ఉపేందర్‌రావు అన్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండల కార్యవర్గ సమావేశం నిర్వహించి శ్రీ వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ ఉమ్మడి మండలం అధ్యక్షులుగా నందగిరి ఉపేందర్ రావ్ శర్మ (లక్ష్మాపూర్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ పరిషత్ కోసం ముందుండి పని చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శిగా (కొల్తూరు) ఉపేందర్ రావు శర్మ, ఉపాధ్యక్షులుగా పారునంది దిలీప్ శర్మ(అలియాబాద్), సహాయ కార్యదర్శిగా రాజనాల శ్రీధర్ శర్మ, కోశాధికారిగా గణపతి శివకుమార్ శర్మ, కార్యవర్గ సభ్యులుగా గట్టు మృత్యుంజయ శర్మ, త్రిగుళ్ళ సంతోశ్ శర్మ, గడియారం రామకృష్ణ శర్మ, రామరాజు శ్రీకాంత్ శర్మ, వేదాటి పని కుమార్ శర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే


చర్లపల్లి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన చర్లపల్లి డివిజన్ మధురానగర్ సంక్షేమ సంఘం నాయకులు

**చర్లపల్లి, మార్చి 23:** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ మధురానగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని, కాలనీలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాలనీల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు వంగ కొండల్‌రెడ్డి, వాకిటి అనిలారెడ్డి, సీసీఎస్ అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, నాయకులు గంప కృష్ణ, లింగం నాయక్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, ఈశ్వర్, మంతు నాయక్, హరినాయక్, సుధాకర్, హనుమాన్‌నాయక్, శేఖర్, శ్రీనివాస్, ఉదయ్, ఉదయ్‌రెడ్డి, తక్కల్ల వేణుగోపాల్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

### చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాప్రా:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ నేతాజీనగర్ చౌరస్తాలో ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏఎస్ రావు నగర్ డివిజన్ పద్మశాలి టౌన్ షిప్‌లో నరసింహ ఆధ్వర్యంలో వేరువేరుగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్, ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, పద్మశాలి టౌన్‌షిప్‌లో మాజీ కార్పొరేటర్ రామారావు, ఉన్నారు.

### ఎమ్మెల్యేతో ఈసీఐఎల్ వాకర్స్ మొర

తమను ఈసీఐఎల్ మైదానంలోకి నడక కోసం అనుమతించేలా చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని ఈసీఐఎల్ వాకర్స్ సభ్యులు కోరారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యేను సైనిక్‌పురిలోని ఆయన నివాసంలో కలిసి తమ గోడు వినిపించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇదివరకే ఈ విషయం పై ఈసీఐఎల్ అధికారులతో మాట్లాడమని,మళ్ళీ ఓసారి ఈసీఐఎల్ సంస్థ సీఎండీతో మాట్లాడుతానని, అవసరమైతే ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ వాకర్స్ సభ్యులు, చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు పద్మా రెడ్డి,మహేశ్ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కాలభైరవ ఆలయంలో ఎమ్మెల్యేల పూజలు

**ఉప్పల్:** ఉప్పల్ హెచ్ఎండీఏ భగాయత్‌లోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో నిర్వహిచిన ప్రత్యేక పూజల్లో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మౌలిక వసతులు కల్పిస్తాం


బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**మల్కాజిగిరి, మార్చి 23:** ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారంలో డ్రైనేజీ మురుగు నీరు వెళ్లడానికి ఔట్‌లెట్ సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యేకు వినాయకులు నతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత, బీఆర్ఎస్ నాయకుడు సురేష్, వేణుగోపాల్, శ్రీనివాస్, శ్రీరాయులు, అంజిరెడ్డి, సాత్వక్, రోహిత్, అభిలాష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

### యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా స్టాండ్ ఆఫ్ ఇండియా పథకంలో భాగంగా మంజూరైన వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం


2004-05 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు

**శామీర్‌పేట, మార్చి 23 :** పూర్వ విద్యార్థులు సందడి చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే గురుభక్తిని చాటుకున్నారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని సమ్మర్ గ్రీన్ వేదికగా ఆదివారం అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. అందరూ కలిసి ఉపాధ్యాయులను పూలమాలలు, మెమోంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్నలక్ష్మీ, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుఅందజేత


లబ్ధిదారుడుకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేస్తున్న ఎంపీ ఈటల

**మేడ్చల్ రూరల్ మార్చి 23:**గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన రవి కుమార్‌కు మంజూరైన రూ. 48 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీ ఈటల రాజేందర్ తన నివాసంలో ఆదివారం అతనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, బీజేపీజిల్లాఅధ్యక్షులుశ్రీనివాస్‌పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 23:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ 8వ వార్డు శ్రీవేదాద్రినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీ వేదాద్రినగర్ కాలనీలో ఆదివారం వనజ దవాఖాన ఆధ్వర్యంలో ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ స్వప్న హరి గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరి గౌడ్ హాజరై హెల్త్ క్యాంపును ప్రారంభించారు. పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ,వనజ దవాఖానవైద్యులు, సిబ్బందిపాల్గొన్నారు.



దమ్మాయిగూడ 8వ వార్డు శ్రీ వేదాద్రినగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వనజ దవాఖాన వైద్యులు

## ప్రజా సేవకు గుర్తింపు ఉంటుంది


డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న చింతల మల్లేష్

**మల్కాజిగిరి, మార్చి 23:** ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపు ఉంటుందని తమిళనాడు చీఫ్ మినిస్టర్ సోదరుడు దేవేంద్రన్ అన్నారు. ఆదివారం పాండిచేరిలో ఇంటర్‌నేషనల్ పీస్ యూనివర్సిటీ, జర్మన్‌కు చెందిన గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్ మల్కాజిగిరికి చెందిన చింతల మల్లేష్ స్వచ్ఛందంగా ప్రజలు చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శోభన్‌బాబు ముదిరాజ్, నాగరాజు, కనకయ్య ముదిరాజ్, పీ నాగరాజు,అన్నమయ్య,జయరాం పాల్గొన్నారు.

## ఘనంగా షహీద్ దివస్

మూసాపేట మార్చి 23: అల్లాపూర్ డివిజన్ పరిధి గాయత్రి నగర్ లో ఆదివారం హిందూ వాహిని వారి ఆధ్వర్యంలో షహీద్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి నగర్ గాంధీ విగ్రహం వద్ద భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ మహనీయులు కలలు కన్నా ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో చాందిప్ప శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, నారాయణ, సుదర్శన్ ముదిరాజ్, అభిషేక్, కుమారస్వామి, కృష్ణ, సిహెచ్ వెంకట్రామిరెడ్డి, జితేందర్, ఉన్నారు.

# భగత్‌సింగ్‌కు ఘన నివాళి


గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రగతిశీల యువజన సంఘం సభ్యులు

**మేడ్చల్ రూరల్,మార్చి 23:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ మన్నె ప్రకాశ్, నల్గొండ జిల్లా కన్వీనర్ చందు, వికారాబాద్ జిల్లా కన్వీనర్ నవీన్ సాయి, గుండ్ల పోచంపల్లి కన్వీనర్ రాహుల్ శ్రీనివాస్, వరంగల్ కన్వీనర్ ఎస్కే గౌస్, కామ్రేడ్ సంజు హరి, వినయ్, వినోద్, భార్గవ్, శివకుమార్, భాను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

**బోడుప్పల్:** బోడుప్పల్ ఇందిరానగర్ చౌరస్తాలో సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపరాజు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో జే.లక్ష్మి, ప్రమీల, మాధవి, రమేశ్, ఐలయ్య, ఇస్తారి, సోమరాజు, బొందయ్య, కనకయ్య, మదర్, తమన్నా, జ్యోతి, రమా తార, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం.

**కాప్రా:** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బేగ్, కార్యదర్శి సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**జవహర్‌నగర్:** జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో గిరిప్రసాద్‌నగర్ శాఖ కార్యదర్శి మోతే రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో శ్యామల లత, స్వరూప, ఎల్లయ్య, కుమార్, కవిత, అనసూయ, శ్రీదేవి, దివాకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్

## శిల్పారామంలో..నృత్య ప్రదర్శనలు



కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రొ. భాగవతుల సేతురాం ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యగురువులు భాగవతుల రామకోటయ్య' శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించారు. లక్ష్మి, భావన, శ్రీ కృతి, ధన్యశ్రీ, శివాంజలి, శృతి, అన్విక, వైష్ణవి, చార్వి నృత్యరూపకం ఆకట్టుకున్నది.



### అన్నమయ్యపురంలో..

మాదాపూర్ : అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ డా. శోభరాజు ఆధ్వర్యంలో ఆదివారం నృత్యప్రియ డాన్స్ అకాడమీ గురువు స్వప్న కృష్ణమోహన్ శిష్య బృందం కశ్వి, హన్షిత, జాన్వి, యశస్విని, నిత్య తేజస్వి, భవ్య, ఆద్య, హషిక, హంసిని, తన్వి, జోషిత, నిత్యశ్రీ, రుగ్వేద, శ్రేష్ఠ, చార్వి, కీర్తన, భావేశ్, లోకేశ్, యష్మిత్ ప్రదర్శన అలరించింది. కళాకారులకు శోభరాజు జ్ఞాపికలు అందజేశారు. శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామికి పూజలు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


సమస్యలు తెలుసుకుంటున్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, మార్చి 23 : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శంభీపూర్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు వివరించి, పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన శంభీపూర్ కృష్ణ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

మూసాపేట : ఆధ్యాత్మిక చింతనతో మా నసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దోబీఘాట్ లోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి క ల్యాణానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రా వణ్ కుమార్, బాబురావు విచ్చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ : ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని శిల్పా బృందావనం కాలనీ కోదండ రాముల ఆలయ బ్రహ్మోత్సవాలు జరిగాయి. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీశ్ రావు, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెరపనేని సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు


శామీర్‌పేట: భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం శామీర్‌పేటలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అఫ్జల్ ఖాన్, పి.నర్సింహా రెడ్డి, అబ్దుల్ రహీం,అజీం ,అనిల్, కిరణ్, అయాన్.


ఘట్‌కేసర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా నాయకులు యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత, నాయకులు పోచయ్య, సునీతదేవి, చింతల అనిల్, శ్రీను, సునీత, అర్చన, సంజన, దేవకి తదితరులు

## జోరుగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు


కుందన్‌పల్లిలో కుందన్‌పల్లి-గోధుమకుంట రోడ్డులో సెట్ బ్యాక్ లేకుండా ప్రహరీ నిర్మించిన దృశ్యం

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 23:** అధికారుల పర్యవేక్షణ లేక, లంచాలకు అలవాటు పడడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీ కుందన్‌పల్లి గ్రామంలో కుందన్‌పల్లి నుండి గోదుమకుంటకు వెళ్లే ప్రధాన రహదారి అనుకొని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణేలే కాక, ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే బీటీ రోడ్డు అనుకొని నిర్మాణాలు చేస్తున్న టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డుకు అనుకొని నిర్మాణాలు చేస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు పడుతామని గోధుమకుంట గ్రామస్తులు, పలు గ్రామాల వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 100 ఫీట్ల రోడ్డును అక్రమ నిర్మాణాలు చేపట్టి 50 ఫీట్ల రోడ్డుగా మారుస్తున్నారని వాహనదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు అనుకొని నిర్మిస్తున్న కట్టడాలను నిలుపుదల చేయాలని, సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

### ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, మార్చి 23 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన జితేందర్ కుమార్ (27) ఆరు నెలల కిందట నగరానికి తన భార్య సంగీతతో కలిసి వచ్చాడు. సుభాష్‌నగర్‌లో ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నాడు. కుటుంబ అవసరాల కోసం ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో జితేందర్ కుమార్ 21న రాత్రి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చాడు. తన భార్యతో తాను ఎలుకల మందు ప్యాకెట్ చూపించి అప్పటికే తాగానని చెప్పడంతో భార్య హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి దవాఖానాకు తీసుకెళ్లింది. చికిత్స పొందుతూ 22న మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ఓల్డ్ బోయిన్‌పల్లి సమగ్ర అభివృద్ధికి కృషి

బాలానగర్, మార్చి 23 : ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని జాగృతి ఫైన్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో రోడ్డు వేయాలని, శానిటేషన్ సమస్య , వరద నీటి సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకోవచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో సక్రమంగా శానిటేషన్ చేయాలని, రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. ఆయా సమస్యపై కాలనీవాసులు మరో మారు తన దృష్టికి తీసుకు రాకుండా అధికారులు సిబ్బంది పనిచేయాలని సూచించారు.